జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 21 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5



## ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..

### జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :*

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో గురువారం జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో

మిగతా 2 లో...





2 లో..

# మన్యంలో జోరుగా...
# వడ్డీల దందా...

**- చాప కింద నీరులా ఏజన్సీపై వడ్డీ వ్యాపారుల కన్ను**
**- చితికిపోతున్న సామాన్య ప్రజలు**

*మణుగూరు, ఫిబ్రవరి19, ప్రజాజ్యోతి :*

నియోజకవర్గంలోని గిరిజనులు, ఆదివాసీలు, మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు అధికశాతం ఉంటారు. వీరి అవసరాలు వడ్డీ వ్యాపారులకు వరంగా మారింది. వ్యవసాయ పెట్టుబడులు, అమ్మాయిల పెళ్లిళ్లు, వైద్య ఖర్చులకోసం తక్షణం డబ్బులు అవసరమైన వారు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లి అప్పులు తీసుకుంటున్నారు. ఈ డబ్బులు ఇచ్చేందుకు సదరు వ్యాపారి వద్ద బంగారం, ప్రామిసరీ నోట్, ఏటీఎం కార్డులు, ఖాళీ చెక్కులు, లేదా భూ పత్రాలు తనఖా పెట్టాల్సి వస్తోంది. ఇన్ని పెట్టుకున్నా.. వందకు నెలకు రూ. 5 నుంచి రూ.10 మేరకు వడ్డీ వసూలు చేస్తున్నారు. అదేవిధంగా మరికొందరు రోజువారి, వారం వారీగా కూడా వడ్డీ వసూలు చేసేవారు ఉన్నారు. ఇలా రోజుకు వెయ్యి రూపాయలకు రూ.5 నుంచి రూ.10 చొప్పున వడ్డీ వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. దీంతో సదరు వ్యక్తి డబ్బులు చెల్లించే నాటికి అసలు కన్నా వడ్డీ ఎక్కువ కావడంతో అప్పు తీర్చడం కష్టంగా మారుతోంది.ఇలా సామాన్య ప్రజలు మొదలుకొని పలువురు రాజకీయ నాయకులు, ఉద్యోగులు కూడా ఈ అధిక వడ్డీకి డబ్బులు తీసుకున్నవారిలో ఉండడం గమనార్హం.


ప్రజాజ్యోతి
20 Feb 2025 - Page 1
పెట్రోల్ బంకుల్లో...
నిబంధనలు పాతర..?

# "ప్రజాజ్యోతి" ఎఫెక్ట్ !

- -పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన పౌర సరఫరాల అధికారులు
- -పెట్రోల్, డీజిల్ క్వాలిటీ, క్వాంటిటీ పరిశీలన
- -నిబంధనల మేరకు బంకులు నిర్వహించాలి
- -మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి
- -24 గంటలు త్రాగునీరు అందుబాటులో ఉంచాలి
- -ఫ్రీ ఎయిర్ ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించిన అధికారులు
- -సీతారామ బంక్ కు ప్రహరీ గోడ నిర్మించాలని సూచన



*ఇల్లందు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :*

పెట్రోల్ బంకుల్లో నిబంధనలు పాతర అనే కథనం ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి వరద రాజు, ఇల్లందు పౌర సరఫరాల శాఖ డిటి యాకూబ్ పాషాలు స్పందించారు. గురువారం పట్టణంలోని పెట్రోల్ బంకులను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీతారామ పెట్రోల్ బంక్ లో అధ్వానంగా

మిగతా 2 లో...

## పార, పలుగు పట్టి మట్టి తవ్విన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



6 లో...



# పిల్లల ప్రగతి...
# ప్రశ్నార్థకం..?

**స్కూల్ కాంప్లెక్స్ నిధులు వినియోగంలో ..**
## ష్...గప్ చుప్

2 లో..

## ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..

(మొదటి పేజీ తరువాయి... )

కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్ అండ్ బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ లు కొత్తగూడెం, భద్రాచలం వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ, ఎం వి ఐ వెంకట పుల్లయ్య, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్ , నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజాజ్యోతి" ఎఫెక్ట్!



(మొదటి పేజీ తరువాయి... )

ఉన్న మరుగుదొడ్ల నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల నుంచి దుర్వాసన వస్తుందని యాసిడ్ ఉండాలని, ఎప్పటికప్పుడు మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఫ్రీ హెయిర్ అందుబాటులో లేకపోవడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే ఆ యంత్రాన్ని ఆన్ చేయించారు. ఫ్రీ ఎయిర్ ఎప్పుడు ఆన్ లోనే ఉంచాలని, వాహనాలకు గాలి పెట్టేందుకు ఒకరిని అక్కడే ఉంచాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిదంగా 24 గంటలు త్రాగు నీరు ఉండాలని తెలిపారు. ముందుగా పెట్రోల్, డీజిల్ క్వాలిటీ, క్వాంటిటీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి వరద రాజు, పౌరసరఫరాల శాఖ ఇల్లందు డిప్యూటీ తహసిల్దార్ యాకూబ్ పాషాలు మాట్లాడుతూ ప్రజాజ్యోతి దినపత్రికలో వచ్చిన కథనంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఇల్లందులోని పెట్రోల్ బంకులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. పెట్రోల్ బంకులలో గుర్తించిన విషయాలపై సంబంధిత యజమానులకు సూచనలు చేయడం జరిగిందని, భవిష్యత్తులో ఎలాంటి లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. మరల ఇదేవిదంగా పెట్రోల్ బంకులను నిర్వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### స్టాక్ లో తేడా రావడంతో అమ్మకాలు నిలిపివేత?



ఇల్లందులోని కూరగాయల మార్కెట్ సమీపంలోని ఓ పెట్రోల్ బంక్ లో ఇందనాలకు సంబందించిన లెక్కల్లో భారీగా తేడా రావడంతో పౌర సరఫరాల శాఖ అధికారులు తాత్కాలికంగా డీజిల్, పెట్రోల్ అమ్మకాలను నిలిపివేయాలని సిబ్బందికి సూచించారు. దింతో ఇందనం కోసం బంక్ కు వచ్చే వాహనదారులు వెనుతిరిగి వెళ్తున్నారు.

# మన్యంలో జోరుగా వడ్డీల దందా...



**మణుగూరు, ఫిబ్రవరి19, ప్రజాజ్యోతి :** నియోజకవర్గంలోని గిరిజనులు, ఆదివాసీలు, మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు అధికశాతం ఉంటారు. వీరి అవసరాలు వడ్డీ వ్యాపారులకు వరంగా మారింది. వ్యవసాయ పెట్టుబడులు, అమ్మాయిల పెళ్లిళ్లు, వైద్య ఖర్చులకోసం తక్షణం డబ్బులు అవసరమైన వారు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లి అప్పులు తీసుకుంటున్నారు. ఈ డబ్బులు ఇచ్చేందుకు సదరు వ్యాపారి వద్ద బంగారం, ప్రామిసరీ నోట్, ఏటీఎం కార్డులు, ఖాళీ చెక్కులు, లేదా భూ పత్రాలు తనఖా పెట్టాల్సి వస్తోంది. ఇన్ని పెట్టుకున్నా.. వందకు నెలకు రూ. 5 నుంచి రూ.10 మేరకు వడ్డీ వసూలు చేస్తున్నారు. అదేవిధంగా మరికొందరు రోజువారి, వారం వారీగా కూడా వడ్డీ వసూలు చేసేవారు ఉన్నారు. ఇలా రోజుకు వెయ్యి రూపాయలకు రూ.5 నుంచి రూ.10 చొప్పున వడ్డీ వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. దీంతో సదరు వ్యక్తి డబ్బులు చెల్లించే నాటికి అసలు కన్నా వడ్డీ ఎక్కువ కావడంతో అప్పు తీర్చడం కష్టంగా మారుతోంది.ఇలా సామాన్య ప్రజలు మొదలుకొని పలువురు రాజకీయ నాయకులు, ఉద్యోగులు కూడా ఈ అధిక వడ్డీకి డబ్బులు తీసుకున్నవారిలో ఉండడం గమనార్హం.

### జోరుగా గిరిగిరి....

వడ్డీకి వడ్డీ... అసలుకు మించి మిత్తి వసూలు చేసే గిరిగిరి వ్యాపారం పినపాక నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెంతో పాటు పలు మండల కేంద్రాల్లో గిరిగిరి వ్యాపారం ఎక్కువ మొత్తంలో సాగుతోంది. చిరు వ్యాపారులు మొదలుకొని, కాంట్రాక్టర్లు రియల్ఎస్టేట్ వ్యాపారరుల వరకు ఈ గిరిగిరి చిట్టీల బాధితుల్లో ఉన్నారు. తీసుకున్న అప్పు నుంచి ముందుగానే వడ్డీని తీసుకొని ఇచ్చి, వడ్డీకి వడ్డీ వసూళ్లు చేస్తున్నారు. ఇలా నియోజకవర్గంలో నెలకు సుమారుగా రూ.10కోట్ల మేరకు ఈ గిరిగిరి దందా కొనసాగుతుందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వ్యాపారం సాగకనో.. కాంట్రాక్టర్ కు సకాలంలో డబ్బులు రాకనో.. వ్యాపారం కలిసి రాకపోవడంతో డబ్బులు చెల్లించకుంటే ఆస్తులు జప్తు చేయడం, కుదువపెట్టిన బంగారం తక్కువ ధరకు తీసుకున్న సంఘటనలు ఉన్నాయి.

### ఆశ చూపి... అదును చూసి...

ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు కోట్లు గడిస్తున్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ.. ముందుగా ప్రజలకు దగ్గర అవుతున్నారు. అక్కడికి వచ్చిన వారితో పరిచయాలు పెంచుకొని తమకు వడ్డీకి డబ్బులు కావాలని చిన్న మొత్తంలో అప్పు తీసుకోవడం దానికి నెలనెలా రూ. 5పైగా వడ్డీ చెల్లించి నమ్మిస్తున్నారు. ఇలా ఏడాది కాలం చేసిన తర్వాత చుట్టుపక్కల ప్రాంతాల్లోని వారి వద్దకూడా డబ్బులు తీసుకోవడం పరిపాటిగా మారింది. అయితే దీనిని చూసిన మహిళలు, వృద్ధులు, పెన్షనర్లు డబ్బులకు అధిక మొత్తంలో వడ్డీ వస్తుందని ఆశపడి డబ్బులు ఇవ్వడం.. తర్వాత మోసపోవడం పరిపాటిగా మారింది. అదేవిధంగా మణుగూరు పట్టణంలోని కొందరు మహిళా సంఘాల నాయకురాళ్లు కూడా అధిక వడ్డీలకు ఆశపడి గ్రూపు సభ్యులను నమ్మించి లక్షల రూపాయల రుణాలు తీసుకొని రియల్ వ్యాపారులు, కాంట్రాక్టర్లకు అధిక వడ్డీకి డబ్బులు ఇస్తున్నట్లు ప్రచారం. గతంలో ఈ వ్యవహారం బయటపడటం... సభ్యులు సదరు నాయకురాళ్లను నిలదీయడం... ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటనలు కూడా ఉన్నట్లు ప్రచారం. నియోజకవర్గంలో ఇలా ఒక వైపు అధిక వడ్డీలకు డబ్బులు ఇవ్వడం, గిరిగిరి దందాలు నిర్వహిస్తుండగా మరో వైపు అధిక వడ్డీ ఇస్తామని అమాయక ప్రజల వద్ద కోట్ల రూపాయలు తీసుకొని ఉడాయించడం వంటి సంఘటనలు జరుగుతన్నాయి. కాగా, ఈ వ్యవహారంపై సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి అధిక వడ్డీలు వసూళ్లు చేస్తున్నవారితో పాటు అధిక వడ్డీలు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# పిల్లల ప్రగతి ప్రశ్నార్థకం..



**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మర్చి అన్ని రకాల మౌలిక సదుపాయాలకు కల్పించి విద్యార్థుల సమగ్రాభి వృద్ధికి ప్రభుత్వం శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈ ప్రయోగాత్మక ప్రయత్నాలలో పిల్లల ప్రగతి మెరుగు పరిచేందుకు కోట్లాది రూపాయల నిధులు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన తరగతుల వారీగా విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలపై పట్టు సాధించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంది. పనిచేసే ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై సంబంధిత అధికారులకు కొంత కష్టతరమైనప్పటికీ వాటికి అనుగుణంగా ప్రత్యేక పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన పాఠశాలల సముదాయాలు ( స్కూల్ కాంప్లెక్స్ ) లను ఏర్పాటు చేసి ఒక్కొక్క స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో 15 నుంచి 20 ప్రాథమిక పాఠశాలలను అనుసంధానం చేసి ఆ పాఠశాలలు ప్రయోగాత్మక బోధనకు అనుగుణంగా అనేక రకాలుగా అవగాహన కల్పించి ఎడాది మొత్తంలో సుమారు 10 సమావేశాలను ఏర్పాటు చేసి ఆ సమావేశాల్లో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులకు బోధించే విధానాన్ని అనుసరించే మార్గాలను ఈ సమావేశంలో చర్చించాల్సి ఉంటుంది. స్కూల్ కాంప్లెక్స సమావేశాలకు అవసరమయ్యే ఖర్చులు భరిస్తూ ఒక్కొక్క స్కూల్ కాంప్లెక్స్ కు రూ. 30 వేలు కేటాయించింది. ఈ 30 వేల రూపాయలతో జరిగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో హాజరయ్యే ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు భోదించే కృత్యాధార భోదన కోసం అవసరమయ్యే మెటీరియల్ ను అందించాల్సి ఉంది. అందుకనుగుణంగానే భద్రాద్రి జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ ల సమావేశాలు తూ తూ మంత్రంగానే నిర్వహిస్తూ ప్రభుత్వ పరంగా సమకూరే నిధులన్ని కొందరు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎంలు స్వాహా చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలు283 , ప్రాథమికోన్నత పాఠశాలలు 121 , ప్రాథమిక పాఠశాలలు 1666 చొప్పున భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య కలిపి 168561 ఉన్నారు. అయితే జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ లు 90 ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే 90 పాఠశాలలకు గాను రూ. 2 కోట్ల 70 లక్షలు ఏడాదికి ప్రభుత్వం వెచ్చిస్తుంది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని పెంచేందుకు 1 నుంచి 30 లోపు ఉన్న విద్యార్థుల పాఠశాలలకు ఏడాదికి రూ. 10 వేలు 1 నుంచి 30 కు పైగా విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలకు రూ. 25 రూపాయలు చొప్పున కేటాయించింది. దీనిని బట్టి చూస్తే ప్రతీ ఏడాది విద్యా సంవత్సరానికి గాను స్కూల్ కాంప్లెక్స్ నిధుల రూపంలో రూ. 5. 45 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెడుతుంది.

### ఖర్చు బారెడు.. ఫలితం మూరెడు..

విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతుంది. ఖర్చు బారెడు అవుతున్నప్పటికీ ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో ఫలితం మాత్రం మూరడే మిగిలుతుంది. స్కూల్ కాంప్లెక్స్ ల పని తీరుపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో లక్ష్య సాధన దిశ సతికల పడింది. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలు విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం పూర్తి స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రగతి ప్రారంభ దశలోనే ప్రశ్నార్థకంగా మారింది. ఇష్టాను రీతిలో పాఠశాలలను నిర్వహిస్తూ ఉపాధ్యాయులు గైర్హాజరు అవడం చెప్పాల్సిన పాఠాలు సరిగా చెప్పక పోవడం కావలసిన బోధన సామాగ్రీ తయారు చేసుకోక పోవడం వంటి విధి విధానాలు పాటించక పోవడంతో ప్రస్తుతం విద్యార్థుల కనీస సామర్థ్యాలను సాధించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , విద్యాశాఖ అధికారి స్కూల్ కాంప్లెక్స్ విధులు, నిధుల వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :*




మార్చి 5 నుండి ప్రారంభ మయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి సమావేశం నిర్వహించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవె న్యూ, పోలీసు, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా పబ్లి క్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరు సెల్ఫోన్ తీసుకొని వెళ్లడానికి అనుమతి లేదని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సు సర్వీసులు నడిచేలా చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు తదితర మౌలిక వసతులు ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను చేర్చడం ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల ఏరియాలలో జిరాక్స్ సెం టర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూ ము ల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలని, ఇందుకు గాను కస్టోడియన్,డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జి ల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయ క్, ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, టేకులపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సులోచన రాణి కొత్తగూడెం ఇల్లందు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు శేషంజన్ స్వామి, శ్రీకాంత్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బడే సీతారామయ్య 37వ వర్ధంతి

### పేద ప్రజల అభ్యున్నతి కోసం తపించిన వ్యక్తి బి ఎస్ రామయ్య : చింతూరి

*చర్ల, ఫిబ్రవరి 20 ( ప్రజాజ్యోతి ) :*



చర్ల బిఎస్ రామయ్య భవనంలో గురువారం బడే సీతారామయ్య 37వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం పార్టీ చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్నాయకులు కామ్రేడ్ చింతూరు వెంకటరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎస్ రామయ్య తో కలిసి పని చేసే అదృష్టం నాకు కలిగిందని ఎంతో గొప్ప వ్యక్తి బడే సీతారామయ్య అని భద్రాచల ఉద్యమ నిర్మాతల్లో బియస్ రామయ్య ఒకరు అని అన్నారు. బి ఎస్. రామయ్య సిపిఎం పార్టీ ఎదుగుదల కోసం ఎంతో కృషి చేశారని, ఆనాడు సిపిఎం పార్టీ ఉధృతంగా ఉంది అంటే ఆయన అలుపెరుగని కృషిచేసి గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ ఎర్రజెండా ఔన్నత్యాన్ని తెలియపరిచి, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరుపేదల ఆకలి కోసం అహర్నిశలు ప్రజలతోనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటూ చర్ల ప్రాంతంలో సిపిఎం పార్టీ బీజాన్ని నాటి ఒక మహోన్నతమైనవ్యక్తి మన బిఎస్ రామయ్య అని ఆయన అన్నారు. ప్రజలలో చైతన్యాన్ని రగిలించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని చింతూరి వెంకట్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బందెల చంటి, బి. నవీన్, పొడుపుగంటి సమ్మక్క, పామర్ బాలాజీ, దొడ్డిహరినాథ వర్మ, తాటి నాగమణి, ఊడుగుల షారోను, వరదల వరలక్ష్మి, పార్టీ సభ్యులు విసంపల్లి రమేష్, కాంతయ్య, మల్లారం తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖమంత్రిని నియమించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న రేవంత్ సర్కార్

### పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :*




తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించడంలో రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ అన్నారు. గురువారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం పిడి యస్ యు భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న విద్యారంగానికి కనీసం ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికొదిలేశారని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని, తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించి విద్యారంగాన్ని కాపాడాలని, విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

*భద్రాచలం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) :*



భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ లో బ్రిలియంట్ విద్యార్థుల విజయభేరి



*బూర్గంపహాడ్, ఫిబ్రవరి20, ప్రజా జ్యోతి :*

ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ మాథ్స్ అండ్ సైన్స్ పరీక్ష ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ విద్యా సంస్థల విద్యార్థులు స్టేట్ , డిస్ట్రిక్ట్ టాపర్స్ గా నిలిచారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఏసీపీ ప్రశాంత్ రెడ్డి వంటి ఎందరో అతిరథ మహారథులు చేతులమీదుగా విద్యార్థులు వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియం లో బహుమతులను అందుకోవడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో ర్యాంకును సాధించిన పి.వి.సిద్ధార్థ, జిల్లాస్థాయిలో సెకండ్ ర్యాంకు ఎం.చరణ్ తేజ, థర్డ్ ర్యాంక్ కె.ఆనందవర్షిణి సాధించారు. బహుమతులు సాధించిన సందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థలో నిర్వహించిన అభినందన సభలో తోటి విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ మారు మూల ఏజన్సీ ప్రాంతంలోని తమ విద్యార్థులు రాష్ట్రంలో కార్పోరేట్ విద్యాసంస్థల విద్యార్థులకు ధీటుగా కొన్ని వేల మంది విద్యార్థులతో పోటీ పడి పరీక్షలో ఉత్తర్ణులై మనమేమి తక్కువ కాదు అని తమ పిల్లలు రాష్ట్ర స్థాయి , జిల్లా స్థాయిలో టాపర్లు గా నిలిచి తమ సారపాక కీర్తీ ప్రతిష్టలను రాష్ట స్థాయి లో నిలిపినందుకు ఎంతో గర్వంగా వుందని అన్నారు.ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయంకు ఆహ్వానం



*బూర్గంపహాడ్, ఫిబ్రవరి20, ప్రజా జ్యోతి :*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరులోని ఆయన నివాసంలో గురువారం లక్ష్మీపురం గ్రామ వాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 26న లక్ష్మీపురం గ్రామంలో జరిగే శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం కళ్యాణ మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు ఉన్నారు.

# అన్నదానానికి వితరణ



*భద్రాచలం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి కీసర మేడ్చల్ మల్కాజ్ గిరి మండలం మండలం దమ్మెగూడకు చెందిన పీవీ కృష్ణమూర్తి, జ్ఞానద దంపతులు రూ.1,00,116లు వితరణగా అందజేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కృష్ణాపురం గ్రామానికి చెందిన తుపాకుల ఎలగొండస్వామి. రమాదేవి దంపతులు రూ. లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి :**

అనుమతులు లేకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ సారపాక గ్రామ శివారులో అక్రమంగా ఇసుక నిల్వ ఉంచి లోడింగ్ చేసుకుని తరలిస్తున్న లారీను గురువారం పోలీసులు పట్టుకున్నారు. సారపాక నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిఎస్ 28 టిఎ 6696 నెంబర్ గల లారీని పట్టుకొని సరైన అనుమతులు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ కొనకండ్ల వెంకన్న పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై అన్నారు.

## బీసీ వాదాన్ని బలపరచండి

### పూల రవీందర్ ను గెలిపించండి



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వాదాన్ని బలపరుస్తూ బహుజన కులాల అభ్యర్థి పూల రవీందర్ ను గెలిపించాలని మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తం పటేల్, హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్, సామాజికవేత్త డాక్టర్ పరికపండ్ల అశోక్ కోరారు. బీసీ వాదాన్ని బలపరచాలని కోరుతూ చేస్తున్న పర్యటనలో భాగంగా గురువారం భద్రాచలం పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తమ్మళ్ళ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలను అణగ దొక్కేందుకు కుట్రలు జరుగుతున్నాయి అని, దీనిలో భాగంగానే ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కుల గణన సర్వే ఫలితాలు తేటతెల్లం చేశాయి అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల వల్ల దేశంలోనూ మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, దేశవ్యాప్తంగా జరిగే జన గణనలో కులగణన చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కులగణన పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ రావాలన్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ వాదాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో భద్రాచలం శ్రీకృష్ణ దేవరాయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ , మున్నూరు కాపు సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి, పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి సాయిరాం, సీనియర్ జర్నలిస్టులు గుమ్మలూరి శ్రీనివాసరావు, బండారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కాలనీ ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాజ్

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :**



భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లా జయరాజ్ అన్నారు. గురువారం ఏఎంసీ కాలనీ నందు జరిగిన దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ ముఖ్యఅతిథిగా అయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎంసీ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వానికి, అధికారులకు కనిపించడం లేదని, ఏఎంసి కాలనీలో నివసిస్తున్న ప్రజలు సరైన రోడ్లు, సైడ్ కాలువలు, విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వానికి ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఏఎంసీ కాలనీ ప్రజలు గుర్తుకొస్తారని దుయ్యబట్టారు. గోదావరి వరదలు సమయంలో సరైన వ్యవస్థ లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తాత్కాలిక వసతులు కల్పించి సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే ఏఎంసి కాలని ప్రజల సమస్యలను సర్వే చేసి తెలుసుకొని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏ ఎం సి కాలనీ ప్రజల తరఫున దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత ప్రజా సంఘం నాయకులు శ్యామ్, బర్ల రామకృష్ణ, శ్రీను, కొండ, రాజు, తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థుల కనీస సామర్థ్యాన్ని బాలమేళాలు మెరుగుపరుస్తాయి

### – మండల విద్యాశాఖ అధికారి టీ రమ

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :**




బాలమేళాలు విద్యార్థులకు కనీస సామర్థ్యాన్ని పెంచటానికి, వారిలోని విద్యా సామర్థ్యాలు పెంచడానికి ఉపయోగకరమని మండల విద్యాశాఖ అధికారి టి. రమ అన్నారు. గురువారం భద్రాచలం పట్టణంలో నన్నపనేని మోహన్ జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ స్థాయి బాలమేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ బాలమేళాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల కనీస సామర్థ్యాలు వెలికి తీయవచ్చునని, విద్యార్థుల మధ్య పాఠశాలల మధ్య స్నేహపూర్వక పోటీ తత్వాన్ని ఏర్పరచవచ్చని తెలియజేశారు. ఉపాధ్యాయులు అందరు అంకితభావంతో పని చేస్తూ అందరు పిల్లలు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎన్నికైన, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా శ్రీనివాస్ ని సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు రాజా శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు అందరి కృషి, కాలనీలోని విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో జగదీష్ కాలనీ పాఠశాలని మండలంలో ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ, ఎస్ఆర్ఎన్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రామకృష్ణ, రమేష్ చంద్, కృష్ణకుమారి ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సీఆర్పీ రామకృష్ణ, గోపి కృష్ణ, ఎం ఆర్ సి సిబ్బంది విజయ్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగులు, వృద్ధులు, పేదలకు బియ్యం పంపిణీ చేసిన యశోద ఫౌండేషన్

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :**



పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం వికలాంగులకు, వృద్ధులకు, పేదలకు బియ్యం పంపిణీ చేశారు. భద్రాచలంలోని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగేటువంటి బియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు బి . వంశీ తేజ నాయక్, సభ్యులు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పొడుతూరి ప్రేమ్ సాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వికలాంగులకు, వృద్ధులకు, పేదలకు ప్రతినెల దాతల సహకారంతో బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఈ సమస్య ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా నేను ప్రతిరోజుమా ఇంట్లో చూస్తాను కనుక ఈ బాధ పడే వారికి చేయూతగా ఉండాలని తన వంతు సాయం తాను అందిస్తున్నానని చెప్పారు. ఈ సమాజంలో అనేకమంది వికలాంగులు అనేక అవస్థలు పడుతున్నారని, అలాగే వృద్ధులు పేదలకు కొన్ని చోట్ల కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దాతలు కూడా సహకరించి సేవా సమితి చేసే సేవా కార్యక్రమాలకి తగినంత సహాయ సహకారాలు అందించి వారు కూడా పాల్గొని సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు కోటా ప్రభాకర్ రావు, మారం ఈశ్వర్ రెడ్డి, కుంజా అర్జున్, పెనుబల్లి దుర్గారావు, అలవాల రాజా పెరియర్, కొప్పుల తిరుపతి, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత , మారం వీరమణి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భిన్న రుచుల సమ్మేళనంతో “టేస్టీ ఫుడ్ ఫెస్టివల్

**పాల్వంచ,ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి ):**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) పాల్వంచలో మహిళా సాధికారిత, భాగ్య, ఎన్ఎస్ఎస్ మరియు ఎంటర్ ప్రిన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు టేస్టీ ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణలోని సంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ప్రదర్శించిన వంటకాలు అందరినీ అమితంగా ఆకట్టుకున్నాయి.తెలంగాణ వంటకాలైన పులిహోరా, రాగిజావ, రవ్వలడ్డూ, సున్నుండలు, జొన్నరొట్టెలు, మరియు సేమ్యా డబల్ కా మీటా, ఫ్రూట్ సలాడ్, క్యారెట్ హల్వా,వంటి వివిధ రకాల వంటకాలు దాదాపు 40 కి పైగా రకాలను తయారు చేసి ప్రదర్శించి వాటిని విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి ఒక్కొక్క ఐటమ్ 10 రూపాయలు 15 రూపాయలు 20 రూపాయలకు అమ్మడం జరిగింది దీనిని నగదు రహిత లావాదేవీల కోసమని కామర్స్ విభాగం వారు క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుత కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హానిచేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడుతుందో విద్యార్థినులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం అన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను ఆహారపదార్థాల ప్రాధాన్యత గురించి తెలియజేయడానికి ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ దోహదపడతాయన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ జె మాధవి మాట్లాడుతూ.. కళాశాలలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించడం వలన విద్యార్థులు వివిధ సంస్కృతులను అనుభవించడానికి, అభినందించడానికి వీలు కల్పించడం,వంట నైపుణ్యాలు, జట్టుకృషిని నేర్చుకోవడానికి ప్రోత్సహించడం,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో సమాజ భావాన్ని పెంపొందించడం,విద్యార్థులకు ఆహార పదార్థాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్య కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వర రావు ఎంటర్ ప్రిన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్, సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ కొండలరావు డాక్టర్ టి అరుణ కుమారి డి రమేష్ విజయప్రసాద్ డాక్టర్ శెట్టి స్వరూప రాణి కోటగిరి రాంబాబు పొట్ల పువ్వు శ్రీనివాసరావు విమల దీపిక మాధవి కరీమా కావ్య పర్వీన్ హారిక లీల సౌమ్య బాబ్జి రమేష్ ధర్మారావు శ్రీను భాను పవన్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు

## చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**భద్రాచలం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**

చెల్లని చెక్కు కేసులో ఓ వ్యక్తికి భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శివనాయక్ ఆరునెలల జైలుశిక్షతో పాటు రూ.4లక్షల జరిమానా విధిస్తూ గురువారం తీర్పునిచ్చారు. కోర్టులో కేసు వేయడంతో కోర్టులో వాదనల అనంతరం శ్రీరం గం నరసింహాచార్యులుకు ఆరునెలల జైలు శిక్ష, 4లక్షలు జరిమానా విధించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఉద్యోగి శ్రీరంగం నరసింహాచార్యులు చెక్కు హామీగా పెట్టి ముద్దిండి రాంప్రసాద్ నుంచి .2లక్షలు, పద్మరాణి నుంచి రూ.2లక్షలు తీసుకున్నాడు. ఆచెక్కు బ్యాంకులో వేయగా చెక్ బౌన్స్ అయింది. సదరు ముదండి రాంప్రసాద్, ముదిండి పద్మారాణిజైలుశిక్షతో పాటు రూ. 4లక్షలు నష్టపరిహారంగా విధిస్తూ తీర్పునిచ్చారు. ఫిర్యాదు తరపున ప్రముఖ న్యాయవాది ముత్యాల కిషోర్ కేసు వాదించారు.

# కొమరం వారి ఇలవేల్పు జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**పినపాక భద్రాచలం,ఇల్లందు శాసనసభ సభ్యులు**

**ఆదివాసి సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికిన ఆలయకమిటీ సభ్యులు**





*ఆళ్ళపల్లి, ఫిబ్రవరి20.ప్రజాజ్యోతి*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఆళ్ళపల్లి మండలం మర్కోడు పంచాయితీ పెద్దూరు గ్రామంలో కొమరం వారి ఇలవేల్పు కొమరం వంశస్థులు నిర్వహిస్తున్న శ్రీ రెక్కల రామక్క జాతర మహోత్సవానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అమ్మవారిని దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెద్దూరు గ్రామంలో కొమరం వంశస్థులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ రెక్కల రామక్క తల్లీ జాతరలో పాల్గొని చాలా సంతోషకరమని అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆ తల్లిని కోరుకున్నానని అనంతరం శ్రీ రెక్కల రామక్క దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ ఆటల పోటీలో పాల్గొని పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో వాలీబాల్ ఆడి క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్ల,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ కార్యక్రమంలో ఆళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామ నరసయ్య.మండల కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు,శ్రీ రెక్కల రామక్క ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, పాల్గొన్నారు.

# రాజావీధి గుండా రాకపోకలు జరగాలి

**–వీధివాసుల ఆవేదన**



*భద్రాచలం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ) :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం సమీపంలోని రాజావిధి మార్గాన్ని మూసివేయడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆ కాలనీలో ప్రజందరూ ఆ మార్గం గుండా రాకపోకలు జరుపుతున్నారు. అయితే గత కొన్ని రోజులుగా ఈ మార్గంలో రాకపోకలు నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపించారు. రాజావిధి మూసివేయడం వల్ల ఆలయానికి వచ్చే అర్చకులు, వేదపండితులు, భక్తులు, స్థానికులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వాహన రాకపోకలు జరగకుండా నిలిపివేయడం జరిగిందని అధికారులు చెబుతున్నా కనీసం ఒకరు నడవడానికి కూడా దారి ఉంచకుండా మూసివేయడంతో ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాజావీధిని అధికారులు మూసివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. రాజావీధి రహదారిని మూసివేయడం సరైంది కాదని, రహదారిని మూసేసిన అధికారులు తిరిగి రాకపోకలు సాగేలా చూడాలని, లేదంటే అక్కడ సెక్యూరిటీని ఏర్పాటు చేసి రహదారి ఎప్పటికప్పుడు తెరిచి ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులకు చేదుడు వాదోడుగా ఉన్న వ్యక్తినే ఏవో సాయి శాంతన్

**కొద్దిమంది స్వార్థపూరిత కుట్రనే ఏసీబీ దాడి**

**మండల రైతులు**

*అశ్వాపురం, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి*

అశ్వాపురం మండలంలో వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టి రైతులకుఅందుబాటులో ఉంటూ వాళ్లకి ప్రతి విషయంలో చేదోడువాదడిగా ఉంటూ రైతులకు కావలసిన విషయాలు అర్థమయ్యేలాగా చెప్పేవారు. అలాంటి వ్యక్తిపై ఏసీబీ దాడి జరగడం అనేది చాలా బాధాకరమైన విషయము. కొద్దిమంది



స్వార్థపరుల వల్లనే జరిగిందని మండల రైతులు వాపోతున్నారు. కొద్ది మంది బడాబాబులు పనులకు అడ్డం వస్తున్నాడు అనే ఉద్దేశంతో ఇలాంటి దుర్మార్గమైన చర్యకు పాల్పడ్డారని పత్తి దళారుల హస్తం కూడా ఉందని గతంలో వ్యవసాయ శాఖలో ఒక ఉద్యోగుని ఉపయోగించుకుని నకిలీ పత్రాలతో పత్తి కొనుగోళ్లలో భారీఅవినీతి జరిగిందని బడా పత్తి వ్యాపారులకు సహకరించలేదని ఉద్దేశంతో ఆందోళన చెందుతున్న రైతులు ఈ కుట్రను చేధించి కుట్రదారులు ఎవరో గుర్తించాలని కోరుతున్న మండల రైతులు.

# వసంతరావు ఎన్నిక పట్ల బార్ హర్షం

*భద్రాచలం ,ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ) :*



తెలంగాణ రాష్ట్రం, మత్స్యకార సహకార సంస్థ గ్రామీణ నీటిపారుదల శాఖకు స్టాండింగ్ కౌన్సిల్‌గా భద్రాచలం కు చెందిన ప్రముఖ న్యాయవాది వసంత రావు నియమితులయ్యారు. దింతో భద్రాచలం బార్ ప్రెసిడెంట్ కోట దేవదానంతో పాటు సభ్యులు హర్షం వ్యక్తం చేసారు .

# భద్రాచలంలో పర్యటించిన జిల్లా జడ్జి



*భద్రాచలం, ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :*

భద్రాచలంలో జిల్లా జడ్జి భానుమతి గురువారం పర్యటించారు. తొలుత శిశు గృహ చిల్డ్రన్ హోమ్ ను సందర్శించి అక్కడ పిల్లలకు అందుతున్న సదుపాయాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకుని వారికి ఆలనా పాలన ఎలా ఉందో ఆరాతీశారు. అనంతరం సబ్ జైల్ ను సందర్శించి ముద్దాయిలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ న్యాయసహాయంపై వివరించారు. పూర్తి పరివర్తన చెంది బయటకు వచ్చాక ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఖైదీలకు సూచించారు. అనంతరం మానవ సేవ వాలంటరీ ఆర్గనైజేషన్ సరోజిని వృద్ధాశ్రమాన్ని విజిట్ చేసి అక్కడ వృద్ధులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రాచలం కోర్టు పరిధిలో ఉన్న పోలీసు అధికారులతో, కోర్టు కానిస్టేబుళ్లు, న్యాయవాదులందరితో సమావేశం నిర్వహించి జాతీయ లోక్అదాలత్ మార్చి 8న జరుగుతుందని, దీనికి న్యాయవాదులు, పోలీసులు కృషిచేసి ఎక్కువ రాజీపడదగిన కేసులను చేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట భద్రాచలం జడ్జి శివనాయక్, న్యాయవాదులు, పోలీసు అధికారులు ఉన్నారు.

# ఘనంగా సింగరేణి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



*ఇల్లందు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:*

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల 49వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ వీసం. కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర పాఠశాలలో లేవని, నామమాత్రపు ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. విద్యతోపాటు అనేక సహపాఠ్య అంశాలలో కూడా మన జిల్లా, రాష్ట్రం, జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించడం సంతోషకరమని పేర్కొన్నారు. సింగరేణి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యాన్సిసి, క్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనలో ఇతర పాఠశాలల కంటే ముందంజలో ఉన్నారని తెలిపారు. ఇలా ముందంజలో ఉన్న ఈ పాఠశాలలకు రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవాలని, సింగరేణి పాఠశాలలో గతంలో సాధించిన విజయాలను, అలాగే విద్యార్థి, విద్యార్థులను ప్రశంసిస్తూ మీరు కష్టపడి చదివితే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అదేవిదంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు వి. రమ, డిజియం (పర్సనల్ ) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పాఠశాల కరెస్పాండంట్ సుధాకర్, ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ, డివైపీఎం సునీల్, ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విష్ణుప్రియ, ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతి పుత్రుడికి.. కొల్లి ఫౌండేషన్ సాయం

**రూ.65 వేలు నగదును అందజేసిన కల్పనా చౌదరి**

*కొత్తగూడెం ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )*



కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిన గుంటుపల్లి సాయిరాంలో ఫ్రీ సీట్ రావడం వల్ల ఖమ్మం నందు మమత మెడికల్ కళాశాలలో నాలుగో సంవత్సరం దువుతున్నాడు. అత్యంత నిరుపేదైనా సాయిరాంకు సాయం అందించేందుకు కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి తన ఔదార్యాన్ని చాటారు. చదువుకొని ముందుకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న సాయిరాంకు భాసటగా నిలిచింది. వెంటనే స్పందించిన కల్పనా చౌదరి హైదరాబాద్ గుంటూరు ఒంగోలు తదితర ప్రాంతాల్లో దాతలను సంప్రదించి సాయిరాంకు నేనున్నానని అభయమిస్తూ అతనికి చదువుకు కావలసినరూ.65 వేలు సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మొదటి నుంచి విద్య ఉద్యోగం ఉపాధి మార్గాల్లో యువత ముందుండాలని సదుద్దేశంతో కొల్లి ఫౌండేషన్ స్థాపించామని అదే తరహాలో సాయంపురి వచ్చే వారికి తమ వంతు సాయం చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తన చదువు నిమిత్తం పూర్తి సహకారం అందించిన కొన్ని ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పనా చౌదరికి సాయిరాం అనే విద్యార్థి కృతజ్ఞతలు తెలిపారు.